క్లుప్తంగా

నల్లచెరువు పరిశీలన



నల్లచెరువును పరిశీలిస్తున్న అధికారులు

చింతకాని: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మండలంలోని నల్లచెరువు కట్టపై మినీ ట్యాంక్‌బండ్‌ను నిర్మించేందుకు ఇరిగేషన్ ఏఈఈ సురేష్ మంగళవారం నల్లచెరువును పరిశీలించారు. మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణానికి నల్లచెరువు కట్ట అనుకూలంగా ఉందని, టూరిజం అధికారులతో కలిసి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వీరభద్రనాయక్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రఘు, సర్వేయర్ నవీన్‌కుమార్, ఈజీఎస్ ఏపీఓ కోటయ్య, టెక్నికల్ అసిస్టెంట్ హుస్సేన్, నాయకులు మడుపల్లి భాస్కర్, కిలారు మనోహర్‌బాబు, షేక్ అబ్దుల్ మజీద్, బాబురావు, తిరపయ్య, చింతల సైదులు, గంధసిరి శ్రీను, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి మాజీ సర్పంచ్



పొంగులేటిని కలిసిన కోటారెడ్డి

తల్లాడ: మండలంలోని రామానుజవరం తాజా మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు శీలం కోటారెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షాన కాంగ్రెస్‌లో చేరారు. రామానుజవరం సర్పంచ్‌గా 2018లో గెలుపొందిన ఆయన ఐదేళ్ల కాలంలో పంచాయతీ నిధులతో పాటు సొంత డబ్బు రూ.కోటితో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని తీర్చిదిద్దారు. కాగా, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ సీపీ నుంచి రాజకీయాల్లోకి వచ్చినప్పుడు ఆయనతో పాటే ఉన్న కోటారెడ్డి ఆతర్వాత పొంగులేటితో పాటే బీఆర్ఎస్‌లోకి వెళ్లారు. ఆ తర్వాత ఆయన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వెంట నడుస్తుండగా, ప్రస్తుతం మంత్రి పొంగులేటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని పలువురితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. కాగా, 2013లో కోటారెడ్డి భార్య శివపార్వతి వైఎస్సాఆర్ సీపీ తరఫున సర్పంచ్‌గా ఏకగ్రీవంగా గెలవగా, 2018లో కోటారెడ్డి గెలిచారు. ఇక 2019లో శివపార్వతి ఎంపీటీసీగా గెలిచి వైస్ ఎంపీపీగా కొనసాగారు.

పసుమర్తి చందర్‌రావుకు సన్మానం

వైరా: ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పసుమర్తి చందర్‌రావును మంగళవారం ఆయన స్వగృహం నందు ఆర్య వైశ్య సంఘం బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగి, మిట్టపల్లి రాఘవరావు, అనుమోలు భాస్కర్‌రావు, తాడికొండ రాము, కొణతం రాజారావు, మైలవరపు శ్రీనివాసరావు, బండారు కృష్ణారావు, రాయల నాగేశ్వరరావు, మొరిశెట్టి జనార్ధన్‌రావు, గొండాల రవి పాల్గొన్నారు.

యూటీఎఫ్ కమిటీ ఎన్నిక



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు

సత్తుపల్లి: యూటీఎఫ్ సత్తుపల్లి మండల అధ్యక్షుడిగా చెరుకు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కొక్కెరగడ్డ వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా కె.శ్రీదేవి, ఐ.నాగేశ్వరరావు, కోశాధికారిగా ఎం.మధుసూదన్‌రావు, ఆడిట్ కన్వీనర్‌గా ఎస్.వెంకటేశ్వరరావు, కార్యదర్శులుగా అశోక్ చక్రవర్తి, సూరయ్య, నాగమణి, వెంకటేష్, శేషుకుమార్, రవీంద్రనాథ్, నిరంజన్, శిరీషలను ఎన్నుకున్నారు.

హక్కులపై అవగాహన



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఆనందం

బోనకల్: మండల పరిధిలోని రాయన్నపేట గ్రామంలో బహుజన అభ్యుదయ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్లకు మానవ హక్కులు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవ హక్కులు సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ... మహిళలకు సమాజంలో రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత, మానవ హక్కుల సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మోదుగు వినోద్‌కుమార్, వెంకటేశ్వరావు, విజయారావ్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఐకేపీలో 'లోకోస్' చిచ్చు..!

- యాప్‌లో ఎస్‌హెచ్‌జీల ఆన్‌లైన్‌పై అలసత్వం
- ఇప్పటికే ఐదుగురు వీఓఏల తొలగింపు
- సీసీలు, ఏపీఎం వేధిస్తున్నారంటూ ఫ్లెక్సీ



సీసీ, ఏపీఎం వేధింపులకు పాల్పడుతున్నారని ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన బాధిత వీఓఏలు



గ్రామ సమాఖ్య సమావేశంలో సీసీతో వాగ్వాదానికి దిగుతున్న వీఓఏ సతీష్

కారేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సమాఖ్యల సభ్యులకు బీమా సౌకర్యం కల్పించే దిశగా లోకోస్ సీబీఓ యాప్‌తో ఆన్‌లైన్‌లో పొందుపరిచే ప్రక్రియను ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగానే అన్ని మండలాల్లో ఇందిరాక్రాంతి పథం(ఐకేపీ)లో స్వయం సహాయక సంఘాల సభ్యుల వివరాలను లోకోస్‌లో పొందుపరిచేందుకు సీసీల ద్వారా వీఓఏలను మొబైల్ యాప్‌లో నమోదు చేసేందుకు లక్ష్యాలను నిర్దేశించింది. కానీ కారేపల్లి మండలంలో ఐకేపీలో లోకోస్ ప్రక్రియ చిచ్చుపెట్టినట్టయింది.

ఐదుగురిపై వేటు..

సీబీఓ మొబైల్ యాప్‌లో సభ్యుల వివరాలు ఆన్‌లైన్ చేయటంలో గ్రామ దీపికలు అససత్వం వహించటంతో ఐదుగురు వీఓఏలను తొలగిస్తున్నట్లు ఐకేపీ జిల్లా ఏపీడీ నూరుద్దీన్ సెప్టెంబర్ 24న ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా వీరి వివరాలు మీడియాకు తెలపకుండా, గోప్యంగా ఉంచారు. వీఓఏలుగా తొలగించిన వారిలో గేటుకారేపల్లి, గంగారంతండా, పోలంపల్లి, తవిసిబోడు, పేరుపల్లి గ్రామాలకు చెందిన వీఓఏలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

లోకోస్ ఆన్‌లైన్ లక్ష్యం 1,117..

ఐకేపీలో సింగరేణి మండల వ్యాప్తంగా 1,206 స్వయం సహాయక సంఘాలు ఉండగా, 13,271 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. లోకోస్ యాప్‌లో 1,117 స్వయం సహాయక సంఘాల సభ్యుల వివరాలను పొందుపరచాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటి వరకు 810 ఎస్‌హెచ్‌జీల సభ్యుల వివరాలు మాత్రమే ఆన్‌లైన్ చేశారు. ఇంకా 30 శాతం ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండగా, మండల వ్యాప్తంగా ఉన్న సుమారు 70 మంది వీఓఏలు ఆన్‌లైన్ పూర్తి చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నా, నెట్‌వర్క్ సమస్య కారణంగా సర్వర్ బిజీ వస్తుందని, అందుకే ఆన్‌లైన్ ఆలస్యం అవుతుందని వీఓఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విధులపై నిర్లక్ష్యం వహించినందుకే..



విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించటం, ఇప్పటి వరకు లోకోస్ యాప్‌లో సంఘ సభ్యుల వివరాలు పొందుపరచకపోవటంతో పూర్తిస్థాయిలో తనిఖీలు చేసిన ఏపీడీ, ఐదుగురిని విధుల నుంచి తొలగించారు. సభ్యుల వివరాలు పొందుపరచకపోవటంతో బీమా సౌకర్యాన్ని బాధిత సంఘ సభ్యులు కోల్పోవలసి వస్తుంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే కొత్త గ్రామ సమాఖ్య సభ్యుల్లో ఒకరిని ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టాం. ఈ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే ఏ అధికారికి మినహాయింపు ఉండదు.

– పిడమర్తి వెంకటేశ్వర్లు, ఐకేపీ ఏపీఎం సింగరేణి

సీసీతో వాగ్వాదం..

గేటుకారేపల్లికి చెందిన వీఓఏ సతీష్‌ను తొలగించామని, వారి స్థానంలో మరొకరిని ఎంపిక చేయాల్సి ఉంటుందని పేర్కొంటూ సీసీ సోందు సాహెబ్ గ్రామంలో ప్రచారం చేశాడని ఆరోపిస్తూ మంగళవారం గేటుకారేపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘ సభ్యులతో సమావేశంలో వీఓఏ సతీష్ తనను అకారణంగా తొలగించారని, తనను తొలగిస్తున్నట్లు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, తనపై కక్ష పెంచుకున్న సీసీ సోందు, ఏపీఎం వెంకటేశ్వర్లు తనపై వేధింపులకు పాల్పడుతున్నారని వాగ్వాదానికి దిగాడు. ఇదిలా ఉంటే ఏకంగా వీఓఏలపై సీసీలు, ఏపీఎం వేధింపులకు పాల్పడుతున్నారని, వీఓఏలను తొలగించామని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, పొదుపు సంఘాల మహిళల వద్ద వసూలు చేసిన నగదును, తిరిగి పొదుపు సంఘాలకు ఇవ్వాలంటూ వీఓఏలు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీంతో ఒక్కసారిగా వీఓఏలు, సీసీలు ల మధ్య ఉన్న విభేదాలు భగ్గుమన్నాయి.

అప్పుల నుంచి బయటపడుతున్నాం..

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



బోనకల్‌లో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం: గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారిస్తే తాము అధికారంలోకి వచ్చాక అప్పులు తీరుస్తూనే ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు ఇచ్చే పరిస్థితి తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఎర్రుపాలెం మండలంలోని ములుగుమాడు, చొప్పకట్లపాలెం, రాజులదేవరపాడు, లక్ష్మీపురం రూ.9.35 కోట్ల నిధులతో లింక్ రోడ్ల నిర్మాణాలకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత చొప్పకట్లపాలెంలో నిర్వహించిన సభలో భట్టి మాట్లాడుతూ ఎక్కడ ఉన్నా ప్రతి రోజూ మధిర అభివృద్ధిపై సమీక్ష చేస్తానని తెలిపారు. మొదటి నుండి తనకు అండగా నిలబడిన ఎర్రుపాలెం మండలం అంటే ఇష్టమని చెప్పారు. గ్రామసభలు నిర్వహించి ప్రతీ నియోజకవర్గంలో పేదలకు 3,500 చొప్పున ఇళ్లు మొదటి దశలో నిర్మిస్తామన్నారు. తొలుత గ్రామాల్లో దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించగా, ట్రాక్టర్ స్వయంగా నడుపుతూ భట్టి గ్రామాల్లో పర్యటించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ జిల్లా, మండల అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు బండారు నర్సింహారావు, గంటా తిరుపతమ్మ, యరమల పూర్ణచంద్రారెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, మల్లెల లక్ష్మణరావు, శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్, అనుమోలు కృష్ణారావు, వెంకట్రామిరెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, రత్నాలరెడ్డి, వెంకటరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, వేమిరెడ్డి రామిరెడ్డి, అక్కిరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన..

బోనకల్: మండలంలోని రావినూతలలో రూ.26కోట్లతో నిధులతో చేపట్టే రోడ్డు విస్తరణ పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలకగా, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ పి.శ్రీజ, ఆర్డీఓ ఎల్.రాజేందర్‌గౌడ్, తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీఓ రమాదేవి, ఆర్‌అండ్‌బీ ఈఈ తానేశ్వర్, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిశోర్‌కుమార్, గాలి దుర్గారావు, కర్నాటి కోటి, చేబ్రోలు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నారాయణ, రమ, ప్రమీల పాల్గొన్నారు.

కళాశాలలో పరిశీలన..

మధిరరూరల్: మండలంలోని సిరిపురంలో బాపూజీ ప్రభుత్వ కళాశాలను మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సందర్శించారు. కళాశాల భవనం శిథిలావస్థకు చేరి స్లాబ్ పెచ్చులు ఊడుతుండడాన్ని గమనించిన ఆయన సమస్యలపై ప్రిన్సిపల్ సత్యనారాయణశాస్త్రితో ఆరా తీశారు. లైబ్రరీలో పుస్తకాలు పాడైపోతుండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. భవన నిర్మాణం, ఇతర సమస్యలపై నివేదిక సిద్ధం చేయాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను ఫోన్‌లో ఆదేశించారు. అనంతరం కళాశాలను ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు సందర్శించారు.

రుణమాఫీ అమలులో విఫలం



మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌రావు

చింతకాని: రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలు మాఫీ చేయటంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు విమర్శించారు. మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో సీపీఎం మండల మహాసభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా దుమ్ముగూడెం ప్రాజెక్ట్ నిర్మాణంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టుల బలం పెరుగుతుందని, శ్రీలంకలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి రావటమే నిదర్శనమన్నారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శిగా రాచబంటి రాముతో పాటు 24 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

పుల్లయ్య భార్యకు పరామర్శ..

ఇటీవల పోలీసులు అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య భార్య భారతమ్మ గుండెపోటుకు గురికావడంతో సీపీఎం నాయకులు పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ధైర్యంగా ఉండాలన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, బొంతు రాంబాబు, చింతలచెర్వు కోటేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, నాయకులు సామినేని రామారావు, గోపాలరావు, జానికిరాములు, మద్దిని బస్వయ్య, పుల్లి యజ్ఞనారాయణ, ఉపేందర్, రమణ, ఆలస్యం రవి, నాగులు, పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి..



మాట్లాడుతున్న మాచర్ల భారతి

సత్తుపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి పిలుపు నిచ్చారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లిలో మంగళవారం జరిగిన మండల మహాసభలో ఆమె మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలమయ్యాయని ఆరోపించారు. అనంతరం మండల కార్యదర్శిగా జాజిరి జ్యోతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాండు, విఠల్, శ్రీను, సత్యనారాయణ, రమణారెడ్డి, సర్వేశ్వరరావు, తిరుపతిరావు, కృష్ణార్జున్‌రావు, బుచ్చయ్య పాల్గొన్నారు.

రైతు సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

కారేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని అఖిలభారత రైతుకూలీ సంఘం ఖమ్మం డివిజన్ కార్యదర్శి గుగులోతు తేజ్యానాయక్ అన్నారు. మంగళవారం రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి నాయిబ్ తహసీల్దార్ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. నవంబర్ 4 కలెక్టర్ ఆఫీసు ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రావుల నాగేశ్వరరావు, వడ్డె వెంకటేశ్వర్లు, పులకాని సత్తిరెడ్డి, బాలునాయక్, ధరవాత్ సక్రునాయక్ పాల్గొన్నారు.

వితరణల వెల్లువ..

దుప్పట్లు, నిత్యావసర సరుకులు..



తల్లాడ: నిత్యావసర సరుకులు పంపిణీ..

తల్లాడ: మండలంలోని నారాయణపురం గ్రామంలో బహుజన సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేదలకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ అధ్యక్షుడు మోదుగు బాలకృష్ణ, నాయకులు పగడాల లచ్చిరెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు రుక్మిణీ, వెంకటేశ్వర్లు, గొల్లమందల పద్మ, ఎలమంద, సంఘసాని హరి, బోనాసి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వలస కూలీలకు రగ్గులు..



సత్తుపల్లిరూరల్: కూలీలకు రగ్గులు..

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లికి చెందిన సుధా హెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, సనాతన ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ల సుధారాణి ఆధ్వర్యంలో వలస కూలీలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వలస కూలీలు సుధారాణికి కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలకు చీరలు..

కారేపల్లి: కారేపల్లి బీసీకాలనీలోని మహిళలకు స్థానిక జామేమసీదు మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ దీపావళి కానుకగా చీరలు పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు ఖలీలుల్లాఖాన్, సద్దాం హుస్సేన్, షేక్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు..

కల్లూరు: కల్లూరు ఎంపీపీఎస్ కళాలివాడ పాఠశాలలో విద్యార్థులకు అద్దంకి అనీల్ టై, బెల్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు అనిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



కారేపల్లి: చీరలతో మహిళలు..



కల్లూరు: టై, బెల్టులతో విద్యార్థులు..

రాష్ట్ర స్థాయి పోటీలకు 'మోడల్' విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కారేపల్లి: నవంబర్ 2 నుంచి జరిగే రాష్ట్రస్థాయి అండర్-17, అండర్-19 విభాగంలో జరిగే పోటీలకు కారేపల్లి మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఇలియాట్ ప్రేమ్‌కుమార్ మంగళవారం తెలిపారు. మహబూబాబాద్‌లో జరిగే ఊషుబాల్ పోటీలకు ఇంటర్ విద్యార్థులు చరణ్, రాకేష్, అభిలాష్, ప్రేమ్‌కుమార్, యామిని, నైసీ, సాయిత్రిష, మహబూబ్‌నగర్‌లో జరిగే కబడ్డీ పోటీలకు ప్రేమ్‌కుమార్, సోనియా, హైదరాబాద్‌లో జరిగే నెట్‌బాల్ నిక్షిత, దీపికలు ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

చిన్న కోరుకొండి సొసైటీ చైర్మన్‌కు అవార్డు



అవార్డుతో చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శి

కల్లూరురూరల్: మండలంలోని పీఏసీఎస్ చైర్మన్ చావా వెంకటేశ్వరరావుకు అవార్డు లభించింది. కల్లూరు డీసీసీబీ బ్రాంచ్‌లో మంగళవారం ఆయనకు మేనేజర్ ఎస్.రాణి అవార్డు అందజేశారు. ఈ మేరకు చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ తోట కనకారావు, కార్యదర్శి వేలాద్రిని సన్మానించారు. 2023-24 సంవత్సరానికి సొసైటీ నుంచి 1,248 మంది సభ్యులకు రూ.7.75 కోట్ల రుణాలు మంజూరు చేయగా, అందులో రూ.7.68 కోట్లు వసూలు చేయడంతో అవార్డుకు ఎంపిక చేశారు. సొసైటీల చైర్మన్లు పాలెపు రామారావు, సర్వనేని అంజయ్య, బోబోలు లక్ష్మణరావు, సూపర్‌వైజర్ వి.ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోండి..



జవ్వాదిని సన్మానిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: విద్యార్థులు బాల్యం నుంచే పుస్తక పఠనం అలవర్చుకోవాలని, వ్యక్తిత్వ వికాస నిపుణులు జవ్వాది వెంకటేశ్వరబాబు అన్నారు. మంగళవారం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, విశ్వశాంతి విద్యాలయంలలో జరిగిన వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడగా అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.కృష్ణయ్య, నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాగమయి



కల్లూరులో..

- ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సన్నరకం వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్‌గా అందించనున్నట్టు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని గంగారం, కాకర్లపల్లిలో ఏర్పాటుచేసిన సన్నరకం, లావురకం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఏఓ శ్రీనివాసరావు, ఏఈఓలు, ఏపీఎం సుబ్బారావు, ఉమా, రమేష్, సత్యం, మారేశ్వరరావు, కేశవరావు, వాసు, సతీష్, వెంకటేష్, నర్సింహారావు, శివవేణు, వెంకట్రావిఎరెడ్డి, పంచాయతీ సెక్రటరీ రాజ్‌గోపాల్, వీఓఏలు హబీబ్, హమీద్, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

వేంసూరు: మండల పరిధిలోని చౌడవరం తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభించారు. ఏపీఎం శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, నాయకులు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వరరావు, భాష్య, వెంకట అప్పారెడ్డి, వంట్ల కృష్ణారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

కల్లూరు: కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ పులి సాంబశివుడు, ఏఓ ఎం.రూప, ఏపీఎం ఎం.వెంకట్రామారావు, సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, సీతఈఓ బీరవల్లి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ రామిశెట్టి కొండలరావు, డైరెక్టర్లు దామాల రమేష్, సానిక శ్రీనివాసరావు, పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్ చౌదరి, బైర్ల కాంతారావు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అగ్రిమెంట్ లేకుండా మొక్కజొన్న వేయొద్దు



మాట్లాడుతున్న ఏడీఏ కరుణశ్రీ

వైరా: యాసంగి మొక్కజొన్న సాగు చేసే రైతులు మొక్కజొన్న కంపెనీ ప్రతినిధులతో అగ్రిమెంట్ లేకుండా విత్తన మొక్కజొన్న సాగు చేయొద్దని ఏడీఏ కరుణశ్రీ సూచించారు. వైరాలోని రైతువేదికలో మొక్కజొన్న విత్తన ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆడ, మగ మొక్కజొన్న విత్తనాలపై అవగాహన కల్పించాలని, విత్తనాలు విక్రయించే సమయంలో తప్పనిసరిగా అగ్రిమెంట్ రాసి ఇవ్వాలని సూచించారు. అగ్రిమెంట్ బాండ్ రాయడం వలన పంటలకు నష్టం వాటిల్లితే సర్వే చేయించి పరిహారం చెల్లించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో ఏఓ మయాన్ మంజుఖాన్, ఏఈఓలు, కంపెనీ ప్రతినిధులు ఉన్నారు.

లక్ష్య సాధన దిశగా సాగాలి

చింతకాని: విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా ముందుకు సాగాలని అకడమిక్ మానిటరింగ్ జిల్లా అధికారి కేశవపట్నం రవికుమార్ సూచించారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. హెచ్ఎం మాధవీదేవి, సత్యానారాయణ, సీఆర్‌పీ నిర్మల, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరించాలి

పెనుబల్లి: రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలతో ధాన్యం సేకరించాలని తహసీల్దార్ గంటా ప్రతాప్, వ్యవసాయాధికారి ఏవీఎస్ రాజు అన్నారు. పెనుబల్లి రైతువేదికలో మంగళవారం వ్యవసాయ విస్తరణ అధికారులకు, ఐకేపీ సిబ్బందికి ధాన్యం కొనుగోలు చేసే పీఏసీఎస్ సిబ్బంది, ఐకేపీ సంఘాల సభ్యులకు అవగాహన నిర్వహించారు. ఏఈవోలు నరేష్, నందిని, ఐకేపీ సీసీ ప్రసాద్ పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర ఇవ్వాలి



మాట్లాడుతున్న అర్జున్‌రావు

వైరారూరల్: పత్తి క్వింటాకు రూ.10వేలు మద్దతు ధర ఇవ్వాలని, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు కె.అర్జున్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొండకొడిమ గ్రామంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. రాము, ప్రసాద్, లాలమ్మ, మురళి ఉన్నారు.

మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి



పెనుబల్లి : పొలంలో రైతులకు అవగాహన..



ఎర్రుపాలెంలో..

పెనుబల్లి : అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ పొందాలంటే రైతులు ఖచ్చితంగా, రైతులు వ్యవసాయ మోటార్లుకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని విద్యుత్ శాఖ లంకపల్లి ఏఈ భుజేంద్రకుమార్ తెలిపారు. మండల పరిధిలోని మండాలపాడులో మంగళవారం శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఫణీ, ఏఎస్ఎం మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

ఎర్రుపాలెం: మండలంలోని తెల్లపాలెం, ఎర్రుపాలెం గ్రామాల్లో మంగళవారం అధికారులు అవసరమైన చోట్ల విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ జి.అనూష, రత్నాకర్, జేఎల్ఎం వంశీ, పాల్గొన్నారు.